




# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 15-03-2024 సంపుటి : 06 సంచిక : 184 పేజీలు : 8 వెల : రూ 3-00


# పేదల భవిష్యత్‌పై చంద్రబాబు యుద్ధం

కూటమి పేరుతో వస్తున్న వారి
నిజస్వరూపం గుర్తించండి
ప్రజాసంక్షేమం కొనసాగాలంటే వైకాపా గెలవాలి
14 ఏళ్ల సిఎంగా చంద్రబాబు చేసిందేమిటో చూడండి
పవన్ కళ్యాణ్ ఓ మ్యారేజ్ స్టార్ మాత్రమే
బనగానపల్లిలో ఇబిసి నేస్తం నిధులు విడుదల
చంద్రబాబు, పవన్‌లపై
జగన్ ఘాటు విమర్శలు











నంద్యాల,మార్చి14: పేదల భవిష్యత్తుపై యుద్ధానికి చంద్రబాబు కూటమి మరోసారి సిద్ధమైందని.. ఈ ఎన్నికల్లో ఓటు అనే దివ్యాస్త్రాన్ని వాళ్ల మీద జాగ్రత్తగా ప్రయోగించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు పిలుపు ఇచ్చారు. పేద ప్రజలకు చేస్తున్న సంక్షేమాన్ని కొనసాగించాలంటే వైకాపా మళ్లీ గెలవాల్సి ఉందన్నారు. బనగానపల్లెలో వైఎస్సార్ ఈబీసీ నేస్తం నిధుల విడుదల సందర్భంగా చంద్రబాబు, దత్తపుత్రుడు, ఎల్లో మీడియాపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మరోవంక.. మనకు ప్రతిపక్షంగా ఉన్న చంద్రబాబును, దత్తపుత్రుడిని చూడండి. వీరిద్దరి పేరు చెబితే అక్కచెల్లెమ్మలకు ఏం గుర్తుకొస్తుంది?. చంద్రబాబు పేరు చెబితే 14 సంవత్సరాలు, 3 సార్లు సీఎం అయిన వ్యక్తి పేరు చెబితే గుర్తొచ్చేది బాబు చేసిన వంచనలు గుర్తుకొస్తాయి. పొదుపు సంఘాల మహిళలకు చంద్రబాబు చేసిన దగా గుర్తుకొస్తుంది.? ఆయన చేసిన ఒక్కటంటే ఒక్క మంచీ గుర్తుకురాదు. ఒక్క స్కీము కూడా గుర్తుకురాని పరిస్థితి. దత్తపుత్రుడి పేరు చెబితే వివాహ వ్యవస్థను భ్రష్టు పట్టించే ఓ మోసగాడు గుర్తుకొస్తాడు. ఏదేండ్లకోకసారి కార్లు మార్చినట్లుగా భార్యలను మార్చే ఒక మ్యారేజీ స్టార్, ఓ వంచకుడు గుర్తుకొస్తాడు. ఒకరికి విశ్వసనీయత లేదు. మరొకరికి విలువలు లేవు. వీరు మూడు పార్టీలుగా కూటమిగా ఏర్పడి ఈరోజు మీ బిడ్డ మీదకు యుద్ధానికి వస్తున్నారు.. కాదు కాదు.. మూడు పార్టీలుగా కూటమిగా ఏర్పడి పేదవాడి భవిష్యత్ మీద యుద్ధానికి వస్తున్నారని హెచ్చరించారు. దేవుడి దయతో ఈరోజు మరో మంచి కార్యక్రమం ఇక్కడ బనగానపల్లె నుంచి చేస్తున్నాం. ఆర్థికంగా వెనుకబడిన ఓసీ అక్కచెల్లెమ్మలు, వారి కుటుంబాలకు కూడా మంచి చేస్తూ ఈరోజు మనందరి ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ ఈబీసీ నేస్తం అనే ఈ పథకంతో 45నుంచి 60 సంవత్సరాల వయసులో ఉన్న నా అక్కచెల్లెమ్మలందరికీ రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, క్షత్రియ, వెలమ, బ్రాహ్మణ.. తదితర ఓసీల్లో ఉన్న అక్కచె÷-లలెమ్మలకు కూడా ఆర్థిక స్వావలంబన కలిగిస్తూ ఏటా రూ.15,000 చొప్పున వరుసగా చేయి పట్టుకుని నడిపిస్తూ మూడేళ్లపాటు సహాయం అందించే కార్యక్రమంమే ఈ వైఎస్సార్ ఈబీసీ నేస్తం అన్నారు. పేదరికానికి కులం ఉండదు. పేదవాడు ఎక్కడ ఉన్నా కూడా వారికి తోడుగా ఉండగలిగే మనసు ప్రభుత్వంలో ఉన్న పెద్దలకు ఉండాలి. ఆదుకునే గుణం ఉండాలి, తోడుగా నిలబడాలి అనే ఆరాటం ఉండాలి. వైఎస్సార్ ఈబీసీ నేస్తంగానీ, వైఎస్సార్ కాపు నేస్తంగానీ మేనిఫెస్టోలో పెట్టినవి కావు. అయినా వారికి త తోడుగా ఉండాలని, పేదరికం వల్ల వారు ఇబ్బంది పడే పరిస్థితి రాకూడదని వారి కోసం కూడా అడుగులు వేసిన ప్రభుత్వం మీ బిడ్డ ప్రభుత్వం. ఈరోజు వైఎస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా 4,19,528 మంది నా అక్కచె÷-లలెమ్మలకు 629 కోట్లు వారి ఖాతాల్లోకి నేరుగా జమ చేయనున్నాం. ఈరోజు జమ చేస్తున్న ఈ సొమ్ముతో కలుపుకొంటే మూడు దఫాల్లో 4,95,269 మంది అక్కచె÷-లలెమ్మలకు మంచి జరిగిస్తూ రూ.1877 కోట్లు వైఎస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా మంచి చేయగలిగాం అని అన్నారు. ఈబీసీ నేస్తం పథకంలో కొత్తగా ఆర్థిక సాయం అందుకుంటున్న అక్కచెల్లెమ్మలు 65618 మంది అయితే, 107824 మంది నా అక్కచెల్లెమ్మలు ఇదే ఈబీసీ నేస్తం రెండు సార్లు పొందారు. 3,21,827 మంది మొత్తంగా మూడు సార్లు వైఎస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా లబ్ది అందుకున్నారు. వరుసగా ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా తోడుగా నిలుస్తూ చేయిపట్టుకుని నడిపించగలిగితే, ఈ డబ్బులతో వ్యాపారం చేసుకునే పరిస్థితి ఉంటుంది. తమ కాళ్లపై తాము నిలబడే పరిస్థితి ఉంటుంది. వారి కుటుంబాలన్నీ బాగు పడే పరిస్థితి వస్తుంది.? ఈ వ్యాపారంతో నెలనెలా కనీసం 610 వేలు అదనంగా ఆదాయం వచ్చే పరిస్థితి వస్తుంది. వైఎస్సార్ చేయూత ద్వారా 4560 సంవత్సరాల వయసున్న నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అక్కచె÷-లలెమ్మలకు మంచి జరిగిస్తూ వైఎస్సార్ కాపు నేస్తం ద్వారా 4560 సంవత్సరాల వయసున్న కాపు అక్కచె÷-లలెమ్మలకు అండగా నిలబడటం, ఆర్థిక సాధికారతకు సహకారం అందిస్తున్నట్లుగానే వైఎస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా ఓసీ కుటుంబాల అక్కచె÷-లలెమ్మలకు అండగా ఉంటున్నాం. మంచి జరిగిస్తూ ఒక చేయూత ద్వారానే నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అక్కచె÷-లలెమ్మలకు దాదాపుగా 33,14,000 మందికి మంచి జరిగిస్తూ అడుగులు పడ్డాయి. వైఎస్సార్ కాపు నేస్తం ద్వారా 4,64,000 మందికి మంచి జరిగిస్తూ అడుగులు పడ్డాయి. వైఎస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా 4,95,000 మందికి మంచి జరిగించాం. మొత్తంగా 4560 సంవత్సరాల మధ్య వయసులో ఉన్న అక్కచె÷-లలెమ్మలు 44,74,000 మందికి మంచి జరిగిస్తూ ఈ 58 నెలల కాలంలో అడుగులు పడ్డాయి. అక్కచెల్లెమ్మలకు, అవ్వాతాతలకు ఇచ్చే పెన్షన్ గానీ, అమ్మ ఒడి, వైఎస్సార్ చేయూత, ఆసరా, సున్నా వడ్డీ, చేయూత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, ఇళ్ల పట్టాలపంపిణీ, అక్కచె÷-లలెమ్మల పేరిటే రిజిస్ట్రేషన్, ఇళ్లు కట్టించే కార్యక్రమం, విద్యా దీవెన, వసతి దీవెన.. ఇవన్నీ కూడా నా అక్కచెలలెమ్మలు బాగుండాలి, కుటుంబాలు బాగుండాలని ఎక్కడా కూడా కులం చూడటం లేదు, వర్గం, మతం, ప్రాంతం, చివరకు ఏ పార్టీకి ఓటు వేశారనేది కూడా చూడటం లేదు?.

## టిడిపి రెండో జాబితా విడుదల

### 34 మందితో జాబితా విడుదల చేసిన పార్టీ

అమరావతి,మార్చి14(: పొత్తులు కుదరడంతో ఇప్పటికే తొలిజాబితా ప్రకటించిన టిడిపి తన రెండో జాబితాను గురువారం ప్రకటించింది. ఈ ఎన్నికల్లో జనసేన-బీజేపీతో కలిసి బరిలోకి దిగుతున్న టీడీపీ ఇప్పటికే తొలి విడతలో భాగంగా 94 స్థానాలకు అభ్యర్థులకు ప్రకటించింది. తాజాగా రెండో విడత అభ్యర్థుల జాబితాను వెల్లడించింది. రెండో విడతలో భాగంగా 34 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇప్పటివరకు మొత్తం 128 స్థానాలకు టీడీపీ అభ్యర్థులను ప్రకటించింది. అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ నేడో, రేపో విడుదల కావడానికి ముందు తెలుగుదేశం పార్టీ రెండో జాబితా అభ్యర్థులను ప్రకటించింది. 34 మంది అభ్యర్థులతో ప్రకటించిన ఈ జాబితాలో మొత్తం 11 మంది పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 9 మంది గ్రాడ్యుయేషన్ చేసినవారు ఉన్నారు. ఒకరు పీహెచ్‌డీ చేసిన అభ్యర్థి ఉన్నారు. కాగా 8 మంది ఇంటర్మీడియెట్, ఐదుగురు 10వ తరగతి విద్యార్హతగా కలిగినవారు ఉన్నారు. మొత్తం అభ్యర్థుల్లో 27 మంది పరుషులు, ఏడుగురు స్త్రీలు ఉన్నారు. ఇక అభ్యర్థుల వయసు విషయానికి వస్తే 25-35 ఏళ్ల మధ్య వయసువారు ఇద్దరు, 36-45 ఏళ్లలోపువారు 8 మంది, 46-60 ఏళ్ల వయసున్నవారు 19 మంది, 61-75 ఏళ్లవారు ముగ్గురు, 75 ఏళ్లకుపైబడినవారు ఇద్దరు ఉన్నారు.

తాజా జిబితా

1. గాజువాక-పల్లా శ్రీనివాసరావు2. రంప చోడవరం - మిర్యాల శిరీష
3. గోపాలపురం-మద్దిపాటి వెంకటరాజు4. ప్రత్తిపాడు-వరుపుల సత్యప్రభ
5. దెందులూరు-చింతమనేని ప్రభాకర్6. గుంటూరు ఈస్ట్-మహ్మద్ నజీర్
7. గుంటూర్ వెస్ట్- పిడుగురాళ్ల మాధవి8. గిద్దలూర్-అశోక్ రెడ్డి9. పెద్దకూరపాడు-భాష్యం ప్రవీణ్10. రాజమండ్రి రూరల్-గోరెంట్ల బుచ్చయ్య చౌదరి11. నరసన్నపేట- బొగ్గురమణమూర్తి12. గురజాల-యరపతినేని శ్రీనివాసరావు13. కోవూరు(నెల్లూరు జిల్లా)- వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి14. కొవ్వూరు(రాజమండ్రి)-ముప్పిడివెంకటేశ్వరరావు15.చోడవరం-కేఎస్ఎన్ఎస్ రాజు16. ఆత్మకూరు-ఆనంరాం నారాయణరెడ్డి17. నందికొట్కూర్- గిత్తా జయసూర్య18. కదిరి-కందికుంట యశోదా దేవి19. మాడుగుల-రెలా ప్రసాద్20. కందుకూర్ - ఇంటూరి నాగేశ్వరరావు21. మదనపల్లి-షాజహాన్ భాషా22. రామచంద్రపురం- వాసంశెట్టి సుభాష్23. మార్కాపురం-కందుల నారాయణ రెడ్డి24. వెంకటగిరి- కురుగొండ్ల లక్ష్మిప్రియ25. కమలాపురం- పుత్తా చైతన్య రెడ్డి26. ప్రొద్దుటూరు-వరదరాజుల రెడ్డి27. ఎమ్మిగనూరు-జయనాగేశ్వర రెడ్డి28. మంత్రాలయం- రాఘవేంద్ర రెడ్డి29. పుట్టపర్తి-పల్లె సింధూరా రెడ్డి30. పుంగనూరు-చల్లా రామ చంద్రారెడ్డి(బాబు)31. చంద్రగిరి- పులివర్తి వెంకట మణిప్రసాద్(నాని)32. శ్రీకాళహస్తి- బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి33. సత్యవేడు-కోనేటి ఆదిమూలం34. పూతలపట్టు- డాక్టర్ కలికిరి మురళి మోహన్

## ఎమ్మెల్యేగా పోటీకే పవన్ మొగ్గు

**పిఠాపురం నుంచి పోటీ చేయనున్న జనసేనాని**
**ఆవిర్భావ దినోత్సవంలో స్వయంగా ప్రకటన**




మంగళగిరి,మార్చి14: జనసేన అధినేత పవన్ కల్యాణ్ పోటీ చేసే స్థానంపై ఉత్కంఠ వీడింది. కాకినాడ జిల్లా పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నట్టు పవన్ స్వయంగా వెల్లడించారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ దినోత్సవ సభలో ఈమేరకు ప్రకటన చేశారు. తనకు ఎమ్మెల్యేగా పోటీ చేయాలని ఉందని, ప్రస్తుతానికి ఎంపీగా పోటీ చేసే ఆలోచన లేదని స్పష్టం చేశారు. తెదేపా, భాజపాతో పొత్తులో భాగంగా జనసేనకు 21 అసెంబ్లీ, రెండు లోక్‌సభ స్థానాలు కేటాయించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఆరు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన ఆయన బుధవారం రాత్రి మరో 9 మందికి పచ్చజెండా ఊపినట్లు తెలిసింది. వారితో మాట్లాడి ఎన్నికల ప్రచారం చేసుకునేందుకు అనుమతి ఇచ్చారు. ఉమ్మడి విశాఖ జిల్లాలోని పెందుర్తి నియోజకవర్గం నుంచి పంచకర్ల రమేశ్, ఎలమంచిలి నుంచి సుందరపు విజయకుమార్, విశాఖ దక్షిణం నుంచి వంశీకృష్ణయాదవ్ లను పిలిచి మాట్లాడి ప్రచారం చేసుకోవా లని చెప్పారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం అభ్యర్థిగా బొలిశెట్టి శ్రీనివాస్, ఉంగుటూరు నుంచి వత్సవట్ల ధర్మరాజు, నరసాపురం నుంచి బొమ్మిడి నాయకర్, భీమవరం నుంచి మంగళవారం పార్టీలో చేరిన పులవర్తి రామాంజనేయులు అభ్యర్థిత్వాలకు ఆమోదం తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజోలు నుంచి దేవవరప్రసాద్ అభ్యర్థిత్వం ఖరారు చేశారు. తిరుపతి నుంచి ఆరణి శ్రీనివాసులుతో భేటీ అయ్యారు. ఈ స్థానం కూడా దాదాపు ఖరారైనట్లేనని చెబుతున్నారు. ఇప్పటికే పార్టీ తరపున నిడదవోలు నియోజకవర్గం నుంచి కందుల దుర్గేష్, కాకినాడ గ్రామీణం నుంచి పంతం నానాజీ, నెల్లిమర్ల నుంచి లోకం మాధవి పోటీ చేస్తున్నట్లు పవన్ కల్యాణ్ ప్రకటించిన విషయం తెలిసిందే.

## ఇద్దరు న్యాయమూర్తుల ప్రమాణం

అమరావతి: ఏపీ హైకోర్టులో ఇద్దరు న్యాయమూర్తులు నేడు ప్రమాణం చేశారు. జస్టిస్ బొప్పన వరాహ లక్ష్మీనర్సింహ చక్రవర్తి, జస్టిస్ తల్లాప్రగడ మల్లిఖార్జున రావులతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ న్యాయమూర్తులుగా ప్రమాణం చేయించారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర హైకోర్టులోని మొదటి కోర్టు హాల్లో జరిగిన కార్యక్రమంలో ఇరువురు న్యాయమూర్తులతో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. కాగా, వీరిద్దరూ హైకోర్టులో అదనపు న్యాయమూర్తులుగా పనిచేస్తూ న్యాయమూర్తులుగా నియమించబడ్డారు. ఈ ప్రమాణ కార్యక్రమంలో పలువురు హైకోర్టు న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్ ఎస్.శ్రీరామ్, ఏపీ హైకోర్టు బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఘంటా రామారావు, ఏపీ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు జానకి రామిరెడ్డి, రిజిస్ట్రార్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్, బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు



## 'ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ రద్దుపై సుప్రీంకు వెళ్తాం'.. ఛైర్మన్ గౌతమ్ సవాంగ్



అమరావతి, మార్చి 14: ఆంధ్రప్రదేశ్‌లో 2018లో నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ రద్దు చేయాని హైకోర్టు బుధవారం (మార్చి 13) ఏపీపీఎస్సీని ఆదేశించిన సంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు తీర్పుపై అభ్యర్థులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం వెల్లడించింది. ఉద్యోగుల ప్రయోజనాలు కాపాడతామని, ఉద్యోగుల తరపున న్యాయపోరాటానికి దిగుతామని స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీలుకు వెళ్తామని ప్రకటించింది. కాగా ఏపీలో 2018లో ఏపీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షపై మార్చి 13న రాష్ట్ర హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. 2018 గ్రూప్-1 మెయిన్స్ జవాబుపత్రాల మాన్యువల్ మూల్యాంకనంలో భారీగా అక్రమాలు చోటు చేసుకున్నాయని, ఆ ప్రక్రియను రద్దుచేయాలని కోరుతూ పలువురు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జవాబు పత్రాలను రెండు సార్లు మాన్యువల్ (చేతితో దిద్దడం) విధానంలో మూల్యాంకనం చేశారంటూ ఆరోపించారు.

# సంపాదకీయం

శుక్రవారం 15-03-2024

## రైతులను ఆదుకోలేని బీమా పథకాలు

ఎన్నికల్లో హామీలు ఇవ్వడం..గెలిచిన తరవాత నాలుక మడతేయడం నాయకులకు అలవాటుగా మారింది. రైతుల ఆదాయం రెండింతలు చేస్తామన్న మోడీ హామీ పదేళ్లయినా నెరవేరలేదు. నిజానికి దేశంలో పుష్కలంగా నీటివనరులు, సారవంతమైన భూములు ఉన్నా వాటిని సద్వినియోగం చేసుకునే ఇంజనీరింగ్ నైణ్యాలను పాలకులు ప్రదర్శించడం లేదు. నదీజలాలు సముద్రం పాలుకాకుండా...ఏటా వరదలతో అతలాకుతలం కాకుండా...ఆనకట్టలు కట్టాలన్న స్పృహలేకుండా పోతోంది. డబ్బుల కక్కుర్తితో కట్టిన కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు పనికారాకుండా పోతున్నాయి. నదుల అనుసంధానం అన్న మాటే మోడీ ఎత్తడం లేదు. దేశంలో అన్నిరకాల పంటలకు అనువైన నేలలు ఉన్నా, సమగ్ర పంటల విధానం రావడం లేదు. దీంతో రైతులకు పంటలను పండించడం ఎంత కష్టంగా మారిందో..అమ్ముకోవడం అంతకుమించిన భారంగా మారుతోంది. పంటల కొనుగోళ్లు,బీమాల విషయంలో ప్రభుత్వాలు స్పష్టమైన జాతీయ విధానాల ను అవలంబించడం లేదు. దీంతో పంటలు చేతికి వచ్చినప్పుడు ధరలు లేక పోవడం..పంటలు నష్టపోయి నప్పుడు బీమా సొమ్ము అందక పోవడం షరామామూలుగా మారింది. ప్రధానంగా వాణిజ్యపంటల విషయంలో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. దీనిని సవాల్‌గా తీసుకుని రైతులకు అండగా నిలవాల్సిన పాలకులు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారు. ఇప్పటికీ దేశవ్యాప్తంగా సరైన బీమా విధానం లేదు. ఉన్నా రైతులకు అవగాహన లేదు. దీనిని జాతీయ విధానంగా తీసుకుని రవాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా పంటలు నష్టపోతున్నరైతులకు సరైన బీమా సౌకర్యం అందడం లేదు. గ్రామాల వారీగా కాకుండా పంట వారీగా బీమా సౌకర్యం రావాల్సి ఉంది. వ్యవసాయం చుక్కాని లేని నావలా తయారవగా వాణిజ్య పంటల సాగు జూదాన్ని తలదన్నింది. మునుపటి ఏడాది మిర్చికి కాస్త రేటు పడటంతో ఖరీఫ్‌లో రైతులు అటు మళ్లారు. రికార్డు స్థాయిలో ఎపిలో లక్షల ఎకరాల్లో సాగు చేశారు. ఎకరానికి రూ.లక్ష పెట్టుబడి అయింది. కౌలు రైతులకైతే లక్షన్నర. పెట్టుబడులు పూర్తిగా నష్టపోయిన రైతులు న్యాయమైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో మిర్చికి తామర తెగులు పలు రాష్ట్రాల్లో వ్యాపించినందున జాతీయ విపత్తుగా ప్రకటించి సాయం చేయాల్సిన కేంద్రం చేతు లెత్తేసింది. రాష్ట్రం కేంద్రాన్ని నిలదీయకుండా లేఖలతో సరిపెట్టింది. వీరిద్దరి మధ్య రైతులు సమిధలవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వమైనా మిర్చి రైతులను ఆదుకుందా అంటే అదీ లేదు. అధ్యయన కమిటీల పేరుతో కాలక్షేపం చేసింది. అలాగే గతంలో వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు స్వల్ప విస్తీర్ణానికి పదో పరకో ఇచ్చి చేతులు దులిపేసుకుంది. ఎంత మందికి ఎంత మొత్తంలో ఎప్పటికి ఇన్సూరెన్స్ వస్తుందో పెద్ద పజిల్‌గామారింది. ఒక వైపు అంతుబట్టని తెగుళ్లు, వైరస్‌లు ఇంకో వైపు నకిలీ, కల్తీ విత్తనాల కారణంగా విపరీతంగా నష్ట పోతున్నారు. వీటిని తట్టుకోలేని రైతులు ఉసురు తీసుకుంటున్నారు. ఇలాంటి సందర్భాల్లో ఆదుకోవడానికి సమగ్ర పంటల బీమా ఉండాల్సిందే. రైతులు ఏ రకంగా పంటలు నష్టపోయినా అండగా ఉండేలా బీమా సౌకర్యం రావాల్సి ఉంది.పట్టెడన్నం పెట్టే రైతులు తమకు చిన్నబాధ వచ్చినా తట్టుకోలేని దైన్య స్థితిలో ఉన్నారు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో పత్తి,మిర్చి పంటలతో పాటు,పసుసు రైతులు కూడా తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రధానంగా మిర్చి రైతులు తెగుళ్ల కారణంగా లక్షలాది రూపాయాల నష్టాన్ని మూటగట్టుకున్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో సాగయ్యే రెండు ప్రధాన వాణిజ్య పంటలు మిరప, పత్తి రైతాంగం ఆసాంతం పెట్టిన పెట్టుబడులు కోల్పోయి ప్రభుత్వ పరిహారం కోసం ఎదురు చూస్తున్నారు. మిర్చికి ఇటీవల రికార్డు ధరలు పెరిగాయి. కానీ ధరలు పలికిన సమయానికి మిర్చి బాగా దెబ్బతింటోంది. ఎపిలో ఎప్పటి నష్టాలకు అప్పుడే పరిహారం అంటున్న సర్కారు మిర్చి, పత్తి విషయంలో నాన్చుడు దారి పట్టి రైతులను క్షోభకు గురి చేస్తోంది. తామర తెగులు సోకి మిర్చి, నకిలీ విత్తనాల వలన పత్తికి నష్టం వాటిల్లగా, ఈ నష్టాలకు ప్రభుత్వ పూచీ ఏమిటో ఇప్పటికైతే స్పష్టత లేదు. వివిధ కారణాలతో పంట నష్ట పోయిన రైతులకు తక్షణం పరిహారం అందించి ఆసరా కల్పించాల్సిన సర్కారే సాకులు చెప్పి పరిహాసం ఆడటం అమానవీయం. పరిహారంపై రైతులకు కనీసం భరోసా సైతం కల్పించకపోవడం అన్యాయం. ప్రభుత్వ తీరుపై ఆగ్రహించిన మిర్చి, పత్తి రైతులు రోడ్డెక్కుతున్నారు. పత్తి రైతుల గోడు చెప్పనలవి కాదు. నకిలీ, కల్తీ, నాసిరకం విత్తనాల వలన పంట నష్టపో యిన రైతులకు కంపెనీల నుండి పరిహారం ఇప్పించేందుకు 2011లో ప్రభుత్వం ఇచ్చిన జీవో పైనా ఇలాగే కంపెనీలు కోర్టుకెళ్లాయి. ఇక్కడా ప్రభుత్వ స్పందన లేదు. దాంతో ప్రభుత్వం కంపెనీలకు అనుకూలంగా ఉ ందనే భావన కలుగుతోంది. గతంలోనూ నకిలీ మిర్చి నారు, మిర్చి విత్తనాలతో రైతులు నష్టపోయారు. ఇంతా జరుగుతున్నా ఆర్‌బికెలు, గ్రామ సచివాలయాలు, ఇంటెలిజెన్స్, పోలీస్, వ్యవసాయ శాఖలు ఏం చేస్తున్నాయో తెలీదు. నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదకాలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది.

## ముగుస్తోన్న టీఎస్పీయస్సీ గ్రూప్ 1 ఆన్‌లైన్ దరఖాస్తు గడువు..

హైదరాబాద్, మార్చి 14: తెలంగాణ ప్రభుత్వ విభాగాల్లో 563 గ్రూప్-1 సర్వీసు పోస్టులకు ఆన్‌లైన్ దరఖాస్తు గడువు నేటితో (మార్చి 14)తో ముగుస్తోంది. గురువారం సాయంత్రం 5 గంటలతో అప్లికేషన్ విండో క్లోజ్ అవనుంది.దీంతో ఇప్పటి వరకూ దరఖాస్తు చేసుకోని అభ్యర్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ఈ రోజు గ్రూప్ 1 అప్లికేషన్‌లకి చివరి రోజని, అర్హులైన ప్రతి ఒక్కరూ అప్లై చేసుకోవాలని సూచించారు. ఇంతకు ముందు అప్లై చేసిన వారు ఎలాంటి రుసుము లేకుండా మరోసారి అప్లికేషన్ నింపాలని ఆయన కోరారు.టీఎస్పీయస్సీ గ్రూప్ 1 పోస్టుల భర్తీకి తెలంగాణ సర్కార్ ఫిబ్రవరి 19వ తేదీన నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 23 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరణ ప్రారంభించిన కమిషన్ మార్చి 14 సాయంత్రం 5 గంటల్లోగా దరఖాస్తు చేసుకోవాలని నోటిఫికేషన్‌లో దువు విధించింది. గతంలో దరఖాస్తు చేసిన అభ్యర్థులు మరోసారి దరఖాస్తు చేయాలని నోటిఫికేషన్‌లో పేర్కొంది. కొత్తగా విద్యార్హత పొందిన అభ్యర్థులు కూడా గ్రూప్ 1 పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చని కమిషన్ సూచించింది. కాగా మార్చి 13వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా 2.70 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు టీఎస్‌పీఎస్సీ తెలిపింది. 2022 ఏప్రిల్‌లో గత ప్రభుత్వం జారీ చేసిన



గ్రూప్-1 నోటిఫికేషన్‌కు 3.80 లక్షల మంది అప్లై చేసుకున్నారు. అయితే చివరిరోజున భారీ సంఖ్యలో దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఈసారి కూడా అలాగే జరగవచ్చని టీఎస్‌పీఎస్సీ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక ఇప్పటికే గ్రూప్ 1 పరీక్ష రెండు సార్లు రద్దు కావడంతో అభ్యర్థులు తీవ్ర నిరాశలో ఉన్నారు. ఒకసారి పేపర్ లీకేజీ, మరోసారి నిబంధనలు సరిగా పాటించలేదని ప్రిలిమ్స్ పరీక్షను కోర్టు రద్దు చేసింది.ఇటీవల రాష్ట్రంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం గతంలో ఇచ్చిన 503 పోస్టులకు మరో 60 పోస్టులను కలిపి ఫ్రెష్ నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో మొత్తం గ్రూప్ 1 పోస్టుల సంఖ్య 563కి చేరింది. ఇక ఇప్పటికే గ్రూప్ 1 పోస్టులకు ఆయా కేటగిరీల్లో సర్కార్ వయోపరిమితి పెంచింది కూడా. మార్చి 14వ తేదీ సాయంత్రం 5 గంటలకు తుది గడువు ముగుస్తోంది.

## రెవిన్యూ శాఖలో కలకలం.. ముగ్గురు తహశీల్దార్ల అక్రమాలుపై వేటు..

కరీంనగర్ సమీపంలోని కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మ్యూటేషన్ విషయంలో గజ్వేల్ తహసీల్దార్ శ్రీనివాస్?ను పోలీసులు అరెస్ట్ చేశారు. కొత్తపల్లి తహసీల్దార్‌గా ఉన్న సమయంలో ఆయనపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఈ కేసు నమోదు అయింది.మరోవైపున వీణవంక తహసీల్దార్ తిరుమల్ రావుపై సస్పెన్షన్ వేటు పడింది.



అమెరికాలో నివసిస్తున్న వారి పట్టాదారుతో సంబంధం లేకుండానే భూ విక్రయాలకు సంబంధించిన వ్యవహారంలో ధరణిలో పేరు మార్పిడి చేశారు. దీంతో ఆపరేటర్ పై నమ్మకం ఉంచి తాను తొందరపడి ఇలా చేశానన్నారు తిరుమల్ రావు. బాధ్యులైన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని వీణవంక తహసీల్దార్ తిరుమల్ రావుపై ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్న నేపథ్యంలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అయితే అంతకు ముందే వీణవంకలో ఓ గ్రామానికి చెందిన ఫ్యామిలీకి మెంబర్టిఫికెట్ ఇచ్చిన సిబ్బందిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకున్నారు.ఇక్కడ పనిచేస్తున్న ధరణీ ఆపరేటర్ పై కూడా అధికారులు అట్రాసిటీ కేసు నమోదు చేస్తున్నారు. వీణవకం తహసీల్దార్ తో చోటు చేసుకున్న ఈ పరిణామాలపై సీరియస్ అయిన జిల్లా కలెక్టర్ పమేల సత్పతి రెవెన్యూ సిబ్బందిపై బదిలీ వేటు వేశారు. తాజాగా జమ్మికుంట తహసీల్దార్ రజినిపై ఆదాయానికి మించిన ఆస్తుల విషయంలో కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు బుధవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆరు చోట్ల తనిఖీలు జరిగాయి. ఉదయాన్నే కెఎల్ఎన్ రెడ్డి కాలనీకి చేరుకున్న ఏసీబీ బృందాలు సోదాలు నిర్వహించి వివిధ ప్రాంతాల్లో ఉన్న ఆస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు తహసీల్దార్లపై వేటు పడడంతో కరీంనగర్ జిల్లా చుట్టుపక్కల ఉన్న గ్రామాల రెవెన్యూ అధికారుల్లో ఆందోళన చోటు చేసుకుంది. ఈ వరుస ఘటనలతో కరీంనగర్ జిల్లా పరిధిలో అసలేం జరుగుతోంది అన్న చర్చ కూడా మొదలైంది.

## అంతా వాళ్లే చేశారు

### విచారణలో ప్రణీత్ రావ్వు...

హైదరాబాద్, మార్చి 14ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అరెస్టైన స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు విచారణలో కీలక విషయాలు వెల్లడించినట్లు సమాచారం. అప్పటి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే తాను అలా చేశానని. ఆ డేటాను కూడా ధ్వంసం చేశానని ఆయన చెప్పినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆయన్ను మరోసారి కస్టడీలోకి తీసుకుని విచారించాలని ప్రత్యేక టీం భావిస్తోంది. 'అప్పటి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతిపక్ష నేతలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, మీడియా, రియల్ ఎస్టేట్ పెద్దలకు సంబంధించిన ఫోన్లను ట్యాప్ చేశా. ఈ సమాచారాన్ని అప్పటి ఎస్పీ స్థాయి అధికారుల నుంచి ఎస్ఐబీ చీఫ్ వరకూ అందరికీ అందజేశాను. కొందరు నేతలు, ప్రజా ప్రతినిధులు, అధికారుల కుటుంబ సభ్యుల ఫోన్లను కూడా ట్యాప్ చేశాను. చాలామంది అధికారులు, ప్రజా ప్రతినిధుల వాట్సాప్ ఛాటింగ్స్ పై నిఘా పెట్టాను. ఫోన్ ట్యాపింగ్ సమాచారాన్ని అధికారులకు ఇచ్చా. అప్పటి ఎస్ఐబీ మాజీ చీఫ్ ఆదేశాలతో మొత్తం డేటాను ధ్వంసం చేశాను. సెల్ ఫోన్స్, హార్డ్ డిస్కులతో పాటు వేలాదిగా పత్రాలు ధ్వంసం చేశా.' అని ప్రణీత్ రావు విచారణలో వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు.( ప్రస్తుతం చంచల్ గూడ జైలులో 14 రోజుల రిమాండ్ లో ఉన్న ప్రణీత్ రావును మరోసారి విచారించేందుకు ప్రత్యేక అధికారుల బృందం నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆయన్ను వారం రోజుల కస్టడీకి ఇవ్వాలని పిటిషన్ లో కోరినట్లు తెలుస్తోంది. ప్రణీత్ రావు విచారణలో వెల్లడించిన అధికారులను విచారించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.ఎస్ఐబీలోని ఎస్ఓటీ ఆపరేషన్ హెడ్‌గా ఉన్న సమయంలో డీఎస్పీ ప్రణీత్‌రావు రాజకీయ నాయకులు, ఎన్జీవోలు, పౌర హక్కుల నేతలతో పాటు మావోయిస్టులు, ఉగ్రవాద కార్యకలాపాలను పర్యవేక్షించారు. ఈ క్రమంలో ఆయన అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపణలు వచ్చాయి. తెలంగాణ అసెంబ్లీ ఫలితాల రోజు రాత్రి 9 గటల సమయంలో ఆయన లాగర్ రూమ్‌కు వెళ్లి హార్డ్ డిస్క్‌లతోపాటు డాక్యుమెంట్లను ధ్వంసం చేశారు. ఆ సమయంలో ఎస్ఓటీ లాగర్ రూమ్ సీసీ కెమెరాలను ఆఫ్ చేయించారు. దాంతో ఆయన రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఫోన్ల ట్యాప్ చేశారని ఆరోపణలకు పట్టు చిక్కినట్లయింది. లాగర్ రూమ్‌లో ఫోన్ ట్యాపింగ్ కు సంబంధించి ఎలాంటి ఆనవాళ్లు లేకుండా చేసి వెళ్లిపోయారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అప్పటి ప్రతిపక్ష నేతలైన కాంగ్రెస్, బీజేపీ నేతల ఫోన్లను ప్రణీత్ రావు ట్యాపింగ్ చేశారని ఆరోపణలు వచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలీస్ శాఖ ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేపట్టింది. కేసు దర్యాప్తు వేగవంతం చేసిన పోలీసులు మార్చి 12న రాత్రి సిరిసిల్ల జిల్లాలోని ఆయన నివాసంలోనే ఆయన్ను అరెస్ట్ చేశారు. అక్కడి నుంచి రాత్రికి రాత్రే ఆయన్ని హైదరాబాద్‌కు తరలించారు.ఫోన్ల ట్యాపింగ్‌కు సంబంధించి ప్రభుత్వం కీలక ఆధారాలను సేకరించిన అనంతరం చర్యలకు సిద్ధమైంది. ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు పాత్రపై ఆధారాలు సేకరించిన తరువాతే అరెస్ట్ చేశామని పోలీసులు స్పష్టం చేశారు. ఎస్ఐబీ లాగర్ రూమ్‌లో హార్డ్ డిస్క్‌లు ధ్వంసం చేసి, ఆ తరువాత నుంచి ప్రణీత్‌రావు పక్కా ప్లాన్‌తో వ్యవహరించినట్టు పోలీసులు చెబుతున్నారు. గడిచిన నెలలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో డీసీఆర్‌బీలో రిపోర్ట్ చేసిన ఆయన.. అక్కడ జాయిన్ అయిన రెండు రోజులకే సిక్ లీవ్ పెట్టారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కీలక ఆధారాలు లభ్యం కావడంతో ప్రణీత్ రావును డీఐజీ రవి గుప్త సస్పెండ్ చేశారు. సస్పెన్షన్‌కు వారం రోజులు ముందు నుంచే డీసీఆర్‌బీకి ప్రణీత్ రావు వెళ్లలేదని సమాచారం.

## అభ్యర్థుల కోసం కాంగ్రెస్ వడపోత



హైదరాబాద్, మార్చి 14, ఓవైపు ఎంపీ అభ్యర్థుల ప్రకటన.. మరోవైపు క్షేత్రస్థాయిలో అభిప్రాయ సేకరణ. ఇదే ఇప్పుడు కాంగ్రెస్‌లో చర్చనీయాంశంగా మారింది. ఎంపిక ప్రక్రియలో అన్ని దశలు దాటిన తర్వాత.. మళ్లీ కొత్తగా అభిప్రాయ సేకరణ చేపట్టడం నేతలకు అంతుచిక్కడం లేదు. ఒక విధంగా అయిపోయిన పెళ్లికి బాజాలు మోగించినట్లు ఉందనే టాక్ వినిపిస్తోంది. అందుకే కాంగ్రెస్ మీటింగ్‌ను నేతలు సీరియస్‌గా తీసుకోవడం లేదని.. మంత్రులు కనీసం కన్నెత్తి చూడలేదనే టాక్ వినిపిస్తోంది.కాంగ్రెస్‌లో ఎంపీ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ టీవీ సీరియల్‌ను తలపిస్తోంది. లిస్ట్ తయారీలో హస్తం పార్టీ పెద్దలు ట్విస్ట్‌ల మీద ట్విస్ట్‌లు ఇస్తున్నారు. లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను తెలంగాణ కాంగ్రెస్ రెండు నెలల క్రితమే మొదలు పెట్టింది. ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తే మొత్తం 309 వచ్చాయి.రెండు మూడు సమావేశాలు నిర్వహించి దరఖాస్తులను స్క్రూటినీ చేసింది స్క్రీనింగ్ కమిటీ. డీసీసీలు, నియోజకవర్గ నేతలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతల అభిప్రాయ సేకరణ చేసిన తర్వాతే అభ్యర్థుల షార్ట్ లీస్ట్‌ను ఏఐసీసీకి పంపింది. ఆ తర్వాతే కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ అభ్యర్థుల ప్రక్రియపై కసరత్తు చేసి ఇప్పటికే నాలుగు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇక నేడో, రేపో మిగిలిన స్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేసే ప్రక్రియ మొదలు పెట్టనుండగా.. ఇప్పుడు మళ్లీ అభిప్రాయ సేకరణ అంటూ ఇంచార్జ్ దీపదాస్ మున్షీ కథను మొదటికి తీసుకొచ్చారు.అభ్యర్థులను ప్రకటించిన నాలుగు స్థానాలకు మినహా మిగతా 13 స్థానాలకు పార్లమెంట్ల వారీగా నేతల అభిప్రాయం తీసుకుంటున్నారు ఇంచార్జ్ దీపదాస్ మున్షీ. అయితే మిగిలిన 13 స్థానాల్లో కూడా దాదాపు 8 నుంచి 9 స్థానాల్లో అభ్యర్థుల విషయంలో ఇప్పటికే క్లారిటీ రాగా.. సేందిగ్ధత నెలకొంది.మరోవైపు పోటీ ఉన్న స్థానాలపై ఏఐసీసీ ఫ్లాష్ సర్వే చేయించింది. అంటే మిగిలిన అభ్యర్థుల ఎంపిక విషయంలో కూడా ఇక రాష్ట్ర పార్టీ ప్రమేయం ఉండదని స్పష్టంగా అర్థమవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో కొత్తగా అభిప్రాయ సేకరణ చేయడమేంటనే చర్చ జరుగుతోంది. గాంధీభవన్‌లో జరిగిన మీటింగ్ అంతా ఉట్టిదే అనే టాక్ హస్తంపార్టీ నేతల్లో వినిపిస్తోంది. కేవలం ఎంపీ స్థానం పరిధిలోని నేతల అభిప్రాయం తీసుకోలేదని ఎవరూ అడగకుండా ఉ ండడానికే ఈవిధంగా ఉత్తుత్తి మీటింగ్‌లు నిర్వహిస్తున్నారనే అభిప్రాయం నేతల్లో వ్యక్తమైంది.మీటింగ్‌కు వచ్చిన నేతలలో ఎక్కువ మంది పార్టీ హైకమాండ్ నిర్ణయానికే వదిలివేస్తున్నామని చెప్పగా.. కొందరు ఎవరో ఒకరి పేరు చెప్పినట్లు సమాచారం. అయితే అటు మున్షీ గానీ.. ఇటు ఏఐసీసీ సెక్రటరీల నుంచి కానీ పోటీలో ఉన్న వారిలో ఎవరికి సపోర్ట్ చేస్తారని అడగలేదని సమాచారం.

## రానున్న ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా ఉపయోగించుకోండి



ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 14 విభారె న్యూస్:- రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా ఉపయోగించుకోవాలని పట్టణ ఎస్సై నగీన అన్నారు. గురువారం జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ డీఎస్పీ షేక్ షర్ఫుద్దీన్ , టౌన్ సీఐ రమేష్ బాబు సూచనలతో ఆళ్లగడ్డ పట్టణ ఎస్సై షేక్ నగినా రాబోవు ఎలక్షన్స్ ను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండుటకు సెంట్రల్ ఫోర్స్ మరియు పోలీస్ ఫోర్స్ సిబ్బందితో ఫుడ్ పెట్రోలింగ్ చేశారు. ఆళ్లగడ్డ టౌన్ లోని ఎన్ వి నగర్, సద్దాం కాలనీ , రామలక్ష్మి కొట్టాల , రమేష్ కొట్టాల, ఎల్ ఏం కాంపౌండ్ ఏరియాల నందు ఫుట్ పోట్రోలింగ్ చేశారు. కాలనీల యందు తిరుగుతూ రాబోయే ఎలక్షన్స్ లో ప్రజలందరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా ఉపయోగించుకునే విధంగా భరోసా కల్పించామని ఎస్ఐ అన్నారు.

## వివిధ కేసులలో పట్టుబడిన మద్యం ధ్వంసం

ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 14 విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ సెబ్ స్టేషన్ నందు వివిధ కేసులలో పట్టుబడిన 11 డిపిఎల్ కేసులు మరియు 8 నాటు సారాయి కేసులలో గల ప్రాపర్టీని ధ్వంసం చేశారు.. పట్టణానికి సమీపంలోని చింతకుంట చెరువు వద్ద నంద్యాల జిల్లా అసిస్టెంట్ కమిషనర్ మధుమోహనరావు, ఎన్ఫోర్స్మెంట్ సూపరిండేనీట్ రామ మోహన్ రెడ్డి, ఆళ్లగడ్డ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ చంద్రమణి మరియు సిబ్బంది పంచాయతీ దారుల సమక్షంలో నాశనం చేశారు.. వీటి విలువ సుమారు 47 వేల రూపాయలు ఉంటుందని ఇన్స్పెక్టర్ చంద్రమణి తెలిపారు.



## పవన్ సొంత జిల్లాలో జనసేన కు ఐదు సీట్లు ఖరారు

కొవ్వూరు,ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 15 అసెంబ్లీ స్థానాల్లో ఐదింట జనసేన పోటీ చేయనుంది. ఐదుగురు నేతలకు మంగళగిరి లో అభ్యర్థిత్వం జనసేనాని పవన్ ఖరారు చేసారు. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన ఎమ్మెల్యే అభ్యర్థి అంజిబాబు కు భీమవరంలో ఘనస్వాగతం లభించింది. భీమవరం లో భారీ మెజారిటీతో గెలుస్తామని అంజిబాబు అంటున్నారు. నరసాపురం నుండి బొమ్మిడి నాయకర్, తాడేపల్లిగూడెం నుండి బొలిశెట్టి శ్రీనివాస్, ఉంగుటూరు నుండి పత్సమట్ల ధర్మరాజు, నిడదవోలు నుండి కందుల దుర్గేష్ అభ్యర్థులుగా ఖరారు చేశారని అంజిబాబు మీడియాకు వెల్లడించారు.

## రాజోలు మిత్ర పక్షాల ఉమ్మడి అభ్యర్థిగా దేవా వరప్రసాద్

రాజోలు,రాజోలు నియోజకవర్గ జనసేన, టిడిపి, బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా జనసేన పార్టీ జనవాణి కన్వీనర్, మాజీ ఐఏఎస్ అధికారి దేవా వర ప్రసాద్ పేరు ఖరారు అయింది. అభ్యర్థిత్వం ఖరారు చేసుకుని నియోజకవర్గానికి మలికిపురం విచ్చేసిన సందర్భంగా ఆయనకు పలికిన జనసేన, టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. దేవ వరప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని సమస్యలపై తనకు అవగాహన ఉందని, గత ఐదేళ్లలో ఏమి అభివృద్ధి చెందలేదని ఆయన అన్నారు.. నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తాను. రాబోవు ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేసారు.

## బాలయ్య హ్యాట్రిక్ కొట్టడం ఖాయం

హిందూపురం ,హిందూపురంలో నందమూరి బాలకృష్ణ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ఆయన సతీమణి వసుంధర తెలిపారు. హిందూపురం నియోజకవర్గంలో బాలకృష్ణ భార్య వసుంధరా దేవి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటూ టీడీపీ శ్రేణుల్లో జోష్ పెంచుతున్నారు. ఒక రకంగా బాలయ్య తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు కనిపిస్తోంది. బాలకృష్ణ హయాంలోనే హిందూపురం అభివృద్ధి జరిగిందని వసుంధరా దేవి చెప్పారు. హిందూపురం ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో తాగునీటి ప్లాంట్లు సైతం ఏర్పాటు చేసినట్లు వివరించారు. నందమూరి బాలకృష్ణ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే ఆస్పత్రిని అభివృద్ధి చేసినట్లు వసుంధర గుర్తు చేశారు. అలాగే మొబైల్ ఆరోగ్య సేవలు, క్యాన్సర్ చికిత్స అందించిన ఘనత బాలకృష్ణదేనని తెలిపారు. పేదల కోసం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ఇప్పటికీ కొనసాగుతున్న విషయాన్ని గుర్తుచేశారు. హిందూపురం అభివృద్ధికి బాలకృష్ణ చేసిన సేవలకు గుర్తింపుగా మరోసారి ఆయన విజయం సాధించడం పక్కానని వసుంధర ధీమా వ్యక్తం చేశారు. హిందూపురం నుంచి బాలయ్య హ్యాట్రిక్ కొట్టడం గ్యారెంటీనని ఆమె తెలిపారు.

## కుప్పంలో సర్పంచ్ భార్య పైన సొంత పార్టీ వ్యక్తులే బూతుల వర్షం

కుప్పం చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో ప్రశ్నస్తే సొంత పార్టీ మహిళలైన ఎవరైనా ఒక్కటే వైసీపీ కి బూతులతో రెచ్చిపోయారు. కనీసం మహిళలు అని కూడా చూడకుండా సోషల్ మీడియాలో విరుచుకుపడ్డారు. తాజాగా శాంతిపురం మండలం మోరసనపల్లి పంచాయితీ వైసీపీ సర్పంచ్ జగదీష్ భార్య నీల ను వైకాపానేతలే భయంకరంగా ట్రోల్ చేస్తున్నారు. అభివృద్ధి ఏది అని ప్రశ్నిండమే ఆమె చేసిన తప్పు. ఈ మేరకు ఆమె ఒక సెల్ఫీ విడుదల చేసారు.

# ప్రాణాలు తీస్తున్న పొలిటికల్ ట్రోల్స్

గుంటూరు, మార్చి 14, ఇంటి పట్టా అందుకున్న సంతోషంలో ఓ యువతి చెప్పిన మాటలు సోషల్ మీడియాలో ట్రోలింగ్‌కు గురి కావడంతో ఆమె రైలు కింద పడి ఆత్మహత్య చేసుకోవడం ఏపీలో చర్చగా మారింది.అధికార, విపక్షాల మధ్య సోషల్ మీడియా వార్‌కు అమాయకురాలు బలైపోయింది. సొంతింటి కల నెరవేరిన సంతోషంలో మీడియా ముందు మాట్లాడిన మాటల్ని విపరీతార్థాలతో ట్రోల్ చేయడంతో మనస్తాపానికి గురైందని మృతురాలి కుటుంబ సభ్యులు చెబుతున్నారు.మార్చి 4వ తేదీన తెనాలిలో జరిగిన కార్యక్రమంలో గీతాంజలి అనే యువతి ఇంటి పట్టాను అందుకుంది. ఈ సందర్భంగా తనకు జరిగిన మేలు గురించి ఇంటర్వ్యూ ఇస్తూ ఉద్వేగానికి గురైంది. తమ కుటుంబంలో జరిగిన మేలును మీడియా ముందు చెప్పింది. ఆ తర్వాత రెండ్రోజులకు ఆమె వీడియోలు సోషల్ మీడియాలో ప్రత్యక్షం అయ్యాయి.గీతాంజలి అనుకూలంగా కొందరు ప్రచారం చేస్తే, ఆమెను ట్రోల్ చేస్తూ కించపరుస్తూ మరికొన్ని ముసుగు ముఖాలు చెలరేగిపోయాయి. ప్రభుత్వం ద్వారా పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలను రకరకాల రూపాల్లో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌పై ప్రచారం చేయడం, దానికి కౌంటర్ ఇచ్చే క్రమంలో ప్రత్యర్థులు పెడర్థాలతో ట్రోల్ చేయడం ఏపీలో సాధారణం అయిపోయింది.తెనాలి యువతి గీతాంజలి ఆత్మహత్య ఘటనపట్ల ముఖ్యమంత్రి వైయస్.జగన్ విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను్గ్భ్రాంతికి గురిచేసిందని సీఎం అన్నారు. గీతాంజలి కుటుంబాన్ని ఆదుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గీతాంజలి కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశించారు. ఆడపిల్లల గౌరవ ప్రతిష్టలకు, మర్యాదలకు భంగం కలిగించే ఏ ఒక్కరినీ కూడా చట్టం వదిలిపెట్టదని ముఖ్యమంత్రి అన్నారు.ఏపీలో రాజకీయాలకు మహిళలే మొదటి టార్గెట్ అవుతున్నారు. దాదాపు దశాబ్ద కాలంగా ఈ తరహా విపరీత ధోరణి కేవలం ఏపీ రాజకీయాల్లో మాత్రమే కనిపిస్తోంది.

ప్రత్యర్థుల్ని మానసికంగా కుంగదీయడానికి, వ్యక్తిత్వ హననాలకు సోషల్ మీడియా వేదికగా మారుతోంది. ఈ క్రమంలో వాటికి అడ్డుకట్ట వేసేందుకు ఏ రాజకీయ పార్టీ చొరవ చూపడం లేదు. సొంత కుటుంబ సభ్యులు ఈ తరహా ట్రోలింగ్‌లకు గురవుతున్నా ముఖ్యమైన వ్యక్తులు సైతం వాటిపై చర్యలు తీసుకోలేకపోతున్నారు.పార్టీని వీడి వేరు కుంపటి పెట్టుకున్న తర్వాత జగన్మోహన్ రెడ్డి జైలుకు వెళ్లాల్సి వచ్చింది. ఆ సమయంలో ఆయన తరపున జగనన్న వదిలన బాణాన్ని అంటూ జగన్ సోదరి షర్మిల పాదయాత్ర చేపట్టారు. ఏపీలో వందల కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించారు.సరిగ్గా ఆ సమయంలోనే సోషల్ మీడియాలో ఆమెపై విపరీతమైన దాడి జరిగింది. జగన్‌మోహన్ రెడ్డిని రాజకీయంగా ఎదుర్కొనే క్రమంలో ప్రత్యర్థులకు షర్మిల తేలికపాటి టార్గెట్ అయ్యారు. ఆమె వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ విపరీతమైన దుష్ప్రచారం జరిగింది. దీనిని ఖండిస్తూ పత్రికల్లో ప్రకటనలు ఇచ్చుకోవాల్సి వచ్చింది.ఆ తర్వాత కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో ఇవి సాధారణం అయిపోయాయి. ఏపీ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరిస్తున్న నేతల కుటుంబాల్లో మహిళలంతా ఏదొక సమయంలో సోషల్ మీడియా బారిన పడ్డారు. ముఖ్యమంత్రి సతీమణి వైఎస్.భారతి, తల్లి విజయమ్మ, సోదరి షర్మిల వివేకానందరెడ్డి కుమార్తె సునీత, టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి , కోడలు బ్రహ్మణి , టీడీపీ నాయకురాలు అనిత, పవన్ కళ్యాణ్ కుటుంబంలో మహిళలు గత కొన్నేళ్లలో ఏదొక సందర్భంలో ట్రోలింగ్‌కు గురయ్యారు.ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో తరచూ వీరంతా అవమానాలకు గురవుతూనే ఉంటారు. మీమ్స్ పేరుతో అసభ్యకరంగా వారిని చిత్రీకరించే ప్రయత్నాలకు అడ్డుకునే వారే లేకుండా పోయారు. రాజకీయ నాయకులు స్వయానా ఇలాంటి వ్యాఖ్యలు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయిరాజకీయ విమర?శల్ని ఎదుర్కొనే క్రమంలో వారి వ్యక్తిత్వాలను కించపరిచేలా దుష్ప్రచారాలు జరుగుతున్నా వాటికి అడ్డుకట్ట వేసే చర్యలు మాత్రం కొరవడ్డాయి. ఈ తరహా ట్రోలింగ్ ముఠాలను అన్ని రాజకీయ పార్టీలు పెంచి పోషిస్తున్నాయనే అపవాదు ఉంది. రాజకీయ ప్రచారాల కోసం ఏర్పాటు చేసుకున్న ప్రైవేట్ సైన్యాలు ఎదుటి వారిని మానసికంగా దెబ్బతీయడం కోసం నిరంతరం దుష్ప్రచారాలు, అసత్యాలపై ఆధారపడుతుంటాయి.రాజకీయ పార్టీల ప్రచారాల కోసం సొంతంగా నడుపుకుంటున్న డిజిటల్ సైన్యాలు ముసుగు ముఖాలతో నకిలీ ఖాతాలతో ఫేస్‌బుక్, ట్విట్టర్లలో చెలరేగిపోతున్నాయి

. మహిళలపై అసభ్యకరంగా పోస్టులు పెడుతున్న వారిలో ఆయా పార్టీలకు చెందిన మహిళలు కూడా ఉండటం గమనార్హం. మహిళలకు చెందిన ఖాతాల నుంచి ఈ తరహా ట్రోల్స్ చేస్తున్నా ఏ రాజకీయ పార్టీ వాటిని ఖండించిన దాఖలాలు లేవు.దొంగ ఖాతాలతో ప్రత్యర్థి పార్టీలకు చెందిన మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, అసభ్యంగా చిత్రీకరించడం, వారి వ్యక్తిగత జీవితాలపై బురద చల్లడం ద్వారా పైశాచిక ఆనందం పొందే ముఠాలను కట్టడి చేయడానికి పోలీస్ శాఖ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.ఈ తరహా ఉదంతాలపై మొదట్లోనే ఉక్కు పాదం మోపి ఉంటే గీతాంజలి వంటి ఘటన జరిగి ఉండేది కాదు. ఏపీలో మహిళలపై జరుగుతున్నంతగా సోషల్ మీడియా దాడులు ఇతర రాష్ట్రాల్లో పెద్దగా కనిపించవు. సోషల్ మీడియాలో ముసుగు ముఖాలతో మహిళలపై దాడులు చేసే వారిని తేలిగ్గానే గుర్తించే అవకాశం ఉన్నా అలాంటి వారిపై తమకు తాముగా పోలీసులు చర్యలు తీసుకున్న సందర్భం ఒక్కటి కూడా లేదు.మహిళల భద్రత,రక్షణ కోసం ఏపీలో దిశ పేరిట ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఫోన్‌లో బటన్ నొక్కితే ప్రత్యక్షం అవుతామని పోలీస్ శాఖ గర్వంగా చెప్పుకుంటుంది. బహిరంగంగా సోషల్ మీడియా వేదికలపై చెలరేగిపోతున్న వారిని కట్టడి చేసే విషయంలో మాత్రం మీనమేషాలు లెక్కిస్తుంటుంది.

# 15 సీట్లలో టీడీపీ పోటీ

కాకినాడ, మార్చి 14, ఏపీలో అత్యధిక శాసనసభ స్థానాలు కలిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో విపక్ష కూటమి సీట్ల సర్దుబాటు దాదాపు పూర్తయింది. ఏ స్థానంలో ఏ పార్టీ బరిలో ఉండాలనే దానిపై పంపకాలు కూడా చేసుకున్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న టిడిపి మూడింట రెండొంతుల స్థానాల్లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో బరిలో దిగబోతోంది. మొత్తం 21 స్థానాలకు 15 సీట్లలో ఆ పార్టీ పోటీ చేస్తుంది. మిగిలిన ఆరు స్థానాలకు 5 చోట్ల జనసేన అభ్యర్థులు, ఒకచోట బిజెపి బరిలో ఉంటాయి. 2014 ఎన్నికల్లో బిజెపి గెలిచిన రాజమహేంద్రవరం అర్బన్ కావాలని బీజేపీ పట్టుబడుతోదం?. బిజెపి సీనియర్ నేత, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు ఇక్కడ నుంచి పోటీ చేయాలని అనుకుంటున్నారు. రాజమహేంద్రవరం పార్లమెంటు సీటు కూడా బిజెపి ఖాతాలో పడడంతో ఎంపీ స్థానం పరిధిలో ఒక అసెంబ్లీ సీటుకి బరిలో ఉండేందుకు అంతా సిద్ధం చేసుకున్నారు. అయితే రాజమండ్రి అర్బన్ కు ఇప్పటికే టీడీపీ టిక్కెట్ ను ఆదిరెడ్డి వాసుకు ప్రకటించారు. ఈ కారణంగా బీజేపీకి ఇచ్చే అవకాశం లేదని.. టిక్కెట్ ప్రకటించినప్పటికీ పోటీకి వెనక్కి తగ్గిన రాజేష్ నియోజకవర్గం పి.గన్నవరం బీజేపీకి కేటాయించే అవకాశాలున్నాయని చెబుతున్నారు. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. జనసేన ఇప్పటికే రాజానగరం, కాకినాడ రూరల్ స్థానాలను ప్రకటించింది. అలాగే జనసేన సిట్టింగ్ సీటు రాజోలులో కూడా ఆ పార్టీ అభ్యర్థులు బరిలో ఉంటారు. ఈ మూడు స్థానాలతో పాటు అమలాపురం, పిఠాపురం, రామచంద్రపురం స్థానాల్లో రెండు చోట్ల ఆ పార్టీ అభ్యర్థులు బరిలో ఉండే అవకాశం కనిపిస్తుంది. రామచంద్రాపురం కోసం టిడిపి కూడా పట్టుబడుతుంది. శెట్టిబలిజకు జిల్లాలో ఒక సీటు కేటాయించడం అనివార్యం కావడంతో టిడిపి ఆస్థానం కోసం గట్టిగానే ప్రయత్నిస్తుంది. అదే జరిగితే జిల్లాలో మరొక స్థానం జనసేనకు దక్కుతుందా లేక ఐదు సీట్లతో సరు పెట్టుకోవాల్సి వస్తుందా అన్నది స్పష్టత రావాల్సి ఉంది. తెలుగుదేశం పార్టీ ఇప్పటికే తుని, జగ్గంపేట, పెద్దాపురం, ముమ్మిడివరం, కొత్తపేట, మండపేట, అనపర్తి, రాజమహేంద్రవరం సిటీ స్థానాల్లో అభ్యర్థులను టిడిపి ఖరారు చేసింది. రాజమహేంద్రవరం సిటీ స్థానాన్ని ఇప్పటికే సిట్టింగ్ ఎంఎల్ఏ భర్త ఆదిరెడ్డి వాసుకు ఖరారు చేసింది. ఆయన ఇప్పటికే ప్రచారంలో ఉన్నారు. కాకినాడ సిటీ విషయంలోనూ టిడిపి భారీగా కసరత్తు చేస్తుంది. జిల్లాలో ఒక్క సీట్ అయినా మత్స్యకారులకు కేటాయించాల్సిన అవసరం ఉండడంతో మాజీ ఎంఎల్ఏ వనమాడి కొండబాబు పేరు ఖరారు చేసే అవకాశం ఎక్కువ ఉంది. ఇక కందుల దుర్గేష్‌కు నిడదవోలు కేటాయించడంతో రాజమహేంద్రవరం రూరల్ స్థానంలో టిడిపి తరపున గోరంట్ల బుచ్చయ్య చౌదరికి సీటు ఖరారైంది. టిడిపి లిస్టులో 8 స్థానాలకు అభ్యర్థులకు లైన్ క్లియర్ అయ్యింది. మిగిలిన ఏడు సీట్లలో ఎవరికి అవకాశం వస్తుందన్న దానిపై ఉత్కంఠ నెలకొంది. అందులో ప్రత్తిపాడు, కాకినాడ సిటీ, రామచంద్రపురం, పి.గన్నవరం, గోపాలపురం, కొవ్వూరు ఉన్నాయి. ఈ సీట్లలో ఇప్పటికే ఆశావాహులు పెద్ద సంఖ్యలో కనిపిస్తున్నారు

# డబ్బులునోళ్లకే టిక్కెట్లు

గుంటూరు, మార్చి 14 ఎన్నికల్లో ఆర్థికంగా బలమైన నేతలను బరిలో దించేందుకు రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. ఎక్కువ ఖర్చు పెట్టగల సామర్థ్యం ఉన్న నేతలకు పెద్దపీట వేస్తున్నారు. వారికి ఏరి కోరి టిక్కెట్లు ఇస్తున్నారు. అయితే పార్టీ ఫండ్ రూపంలో సైతం కొంత మొత్తం డిపాజిట్ చేయించుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అయితే తాజాగా వైసీపీలో ఈ తరహా ఆరోపణలు బయటకు రావడం విశేషం. టిక్కెట్ల పేరిట పార్టీ ఫండ్ తో పాటు కొంతమంది నేతలు డబ్బులు డిమాండ్ చేస్తున్నారన్న విషయం బయటపడింది. తాజాగా గుంటూరు జిల్లా చిలకలూరిపేట లో వైసీపీ నేత మల్లెల రాజేష్ నాయుడు ఏకంగా మంత్రి విడదల రజినిపై సంచలన ఆరోపణలు చేశారు. చిలకలూరిపేట టిక్కెట్ ఇప్పించేందుకు తన వద్ద నుంచి 6.5 కోట్లు వసూలు చేశారని ఆయన ఆరోపణలు చేశారు. దీంతో వైసీపీలో వరుసగా విడుదలవుతున్న జాబితాల వెనుక భారీగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ప్రారంభమయ్యాయి.ఇప్పటివరకు వైసీపీ 13 జాబితాలను విడుదల చేసింది. దాదాపు 80 మంది వరకు సిట్టింగ్లను మార్చింది. అయితే ఒక జాబితాలో పేరు.. ప్రకటించి తదుపరి జాబితాలో మార్చుకుంటూ పోతుంది. కొంతమంది ఇన్చార్జిలను నియమించిన అది తాత్కాలికమేనని.. చివరి క్షణంలో ఇతరులు వస్తారని చెప్పుకొస్తోంది. దానికి రకరకాల సమీకరణలను చూపుతోంది. తీరా తొలగించినప్పుడు ఏవేవో కుంటి సాకులు చెబుతున్నారు. అప్పటికే ఇన్చార్జ్ లకు క్షవరం అవుతోంది. టికెట్ కోసం పార్టీకి ఫండింగ్, టిక్కెట్ ఇప్పించారని నేతలకు కమిషన్ కోట్లలో చెల్లిస్తున్నారు. ఫ్లెక్సీలు ఇతరత్రా ఖర్చులకోసం భారీగానే వెచ్చిస్తున్నారు. తీరా చావు కబురు చల్లగా చెబుతున్నారు. టికెట్ లేదని తేల్చేస్తున్నారు. ఇటువంటి బాధితులు వైసీపీలో ఎక్కువగా ఉన్నారు. చిలకలూరిపేటలో మల్లెల రాజేష్ నాయుడు బాధితుడిగా వెలుగు చూశాడు. మంత్రి విడదల రజిని ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గంలో ఈసారి ఆమెకు టికెట్ ఇవ్వలేదు. ఆమెను గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి పంపించారు. ఆమె స్థానంలో మల్లెల రాజేష్ నాయుడుని నియమించారు. అప్పట్లోనే అందరూ ఆశ్చర్యపడ్డారు. కానీ ఇప్పుడు అందరికీ తెలుస్తోంది. ఆయన వద్ద20 కోట్లకు పైగా వదిలించారని సమాచారం. తనకు జరిగిన అన్యాయం పై ఆయన కార్యకర్తల సమావేశం పెట్టుకొని మరీ బాధపడ్డారు. అంత ఖర్చు పెట్టిన తర్వాత ఆయన స్థానంలో వేరొకరిని ఇప్పుడు ఇన్చార్జిగా నియమించారు. అయితే ఒక్క రాజేష్ నాయుడు బాధితుడు కాదు. ఆయనలా చాలా మంది ఉన్నారు. ఇప్పటివరకు 13 జాబితాలను విడుదల చేశారు. మార్చిన వాళ్ళనే మళ్ళీ మళ్ళీ మారుస్తున్నారు. ఆర్థికంగా బలమైన వాళ్ళు అని చెప్పి సీటిస్తున్నారు. తరువాత తీసేస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారంలో కోట్లు రూపాయలు చేతులు మారుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కానీ బ్లాక్ మనీ కావడంతో ఎవరు ఫిర్యాదు చేయడానికి ముందుకు రావడం లేదని తెలుస్తోంది.

# అమలాపురం ఆసక్తికరం

రాజమండ్రి, మార్చి 14, తూర్పుగోదావరి జిల్లాలోని మరో నియోజకవర్గం అమలాపురం. ఎస్సీ రిజర్వుడు స్థానమైన ఈ నియోజకవర్గంలో 1952లో తొలిసారి ఎన్నికలు జరిగాయి. ఇప్పటినివరకు ఈ నియోజకవర్గంలో 16 సార్లు ఎన్నికల జరిగాయి. ఐదుసార్లు కాంగ్రెస్, నాలుగు సార్లు టిడిపి, ఒకసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. ఈ నియోజకవర్గంలో 2,41,994 మంది ఓటర్లు ఉండగా, వీరిలో పురుష ఓటర్లు 1,20,796 మంది మహిళా ఓటర్లు 1,21,198 మంది ఉన్నారు. అమలాపురం నియోజకవర్గం 1952లో ఏర్పాటు అయింది. తొలిసారి ద్విసభకు జరిగిన ఎన్నికల్లో ఎస్పిఎఫ్ నుంచి పోటీ చేసిన బి అప్పలస్వామి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన పి లక్ష్మణ స్వామిపై 42,808 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1952లో జరిగిన సాధారణ ఎన్నికల్లో కేఎంపీపీ నుంచి పోటీ చేసిన ఎన్ రామభద్రిరాజు విజయం సాధించారు. ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన కేవీ రావుపై 52,952 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1955లో ద్విసభకు జరిగిన ఎన్నికల్లో ఇండిపెండెంట్ గా పోటీ చేసిన బి అప్పలస్వామి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి సిపిఐ నుంచి పోటీ చేసిన ఎస్ఆర్ రావుపై 3036 ఓట్ల తేడాతో విజయం సాధించారు.1955లో సాధారణ సభకు జరిగిన ఎన్నికల్లో ఇండిపెండెంట్ గా పోటీ చేసిన జి నరసింహమూర్తి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన జి నారాయణదాసుపై 4645 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1962లో జరిగిన ఎన్నికల్లో ఇండిపెండెంట్ గా పోటీ చేసిన సూర్యనారాయణ విజయం సాధించారు. ఎన్నికల్లో ఇండిపెండెంట్గా పోటీ చేసిన కే సూర్యనారాయణ విజయం సాధించారు తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన ఎన్ రామ భద్రిరాజు పై 27 67 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1965లో జరిగిన ఎన్నికల్లో ఎన్ రామభద్రిరాజు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి ఇండిపెండెంట్ గా పోటీ చేసిన కే వెంకటరత్నంపై 4603 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1967లో జరిగిన ఎన్నికల్లో ఇండిపెండెంట్గా పోటీ చేసిన కే ప్రభాకర్ రావు ఇక్కడ విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన ఎన్ రామభద్రిరాజుపై 3292 ఓట్ల తేడాతో గెలుపొందారు.1972లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన కే ప్రభాకర్ రావు విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి ఇండిపెండెంట్ గా పోటీ చేసిన ఆర్ రామచంద్రరావుపై 9671 ఓట్లు తేడాతో విజయం సాధించారు. 1978లో జరిగిన ఎన్నికల్లో జనతా పార్టీ నుంచి పోటీ చేసిన పీవీ శ్రీరామారావు విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన డి నాగేశ్వరరావుపై 2408 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1983లో జరిగిన ఎన్నికల్లో టిడిపి నుంచి పోటీ చేసిన ఎంఎస్ నారాయణరావు విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన కే ప్రభాకరరావుపై 8929 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1985లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన కే ప్రభాకర్ రావు విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి టిడిపి నుంచి పోటీ చేసిన ఆర్ రామచంద్రరావుపై 7470 ఓట్ల తేడాతో విజయం సాధించారు.1989లో జరిగిన ఎన్నికల్లో కే ప్రభాకర్ రావు మరోసారి విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన ప్రభాకర్ రావు తన సమీప ప్రత్యర్థి టిడిపి నుంచి పోటీ చేసిన ఎమ్మెస్ నారాయణరావు పై 4273 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1994లో జరిగిన ఎన్నికల్లో టిడిపి నుంచి పోటీ చేసిన ఎంఎస్ నారాయణరావు విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన కే ప్రభాకర్ రావు పై 16,814 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1999లో జరిగిన ఎన్నికల్లో టిడిపి నుంచి పోటీ చేసిన ఎమ్మెస్ నారాయణరావు విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన కే ప్రభాకర్ రావుపై 18,780 ఓట్ల తేడాతో గెలుపొందారు. 2004లో జరిగిన ఎన్నికల్లో ఇండిపెండెంట్ గా పోటీ చేసిన కుడిపూడి చిట్టబ్బాయి విజయం సాధించారు.

## హలో రామా అంటున్న వైసీపీ నేతలు

నెల్లూరు, మార్చి 14, సార్వత్రిక ఎన్నికలతో పాటు ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు ఏ క్షణమైనా షెడ్యూల్ వెల్లడయ్యే అవకాశం ఉంది. దీంతో వైసీపీ నేతలు ఆందోళన చెందుతున్నారు. పెద్ద స్థాయి నాయకులకు గెలుపోటములపై భయం ఉండగా.. ద్వితీయ శ్రేణి నాయకులు మాత్రం చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో ఆవేదనతో ఉన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చాలామంది నేతలు దూకుడుగా వ్యవహరించారు. ముందూ..వెనుక చూసుకోకుండా ఇక అంతా మాదే అన్నట్టు నడుచుకున్నారు. ప్రభుత్వ భవనాల నిర్మాణాల నుంచి.. కరోనా సేవల వరకు చాలా డబ్బులు ఖర్చు చేశారు. కానీ రోజులు నెలలుగా మారాయి.. నెలలు సంవత్సరాలయ్యాయి. ఇప్పుడు ఎన్నికలు సమీపించాయి. కానీ ఇంతవరకు బిల్లుల చెల్లింపు లేకుండా పోయాయి. అస్మదీయ కంపెనీలకు మాత్రం రుణాలు తెచ్చి మరి చెల్లింపులు చేశారు. కానీ పార్టీని నమ్ముకున్న ద్వితీయ శ్రేణి నాయకులను మాత్రం దారుణంగా వంచించారు.మరి కొద్ది రోజుల్లో ఎన్నికల కోడ్ రానుంది. ఎటువంటి ప్రభుత్వ చెల్లింపులకు అవకాశం ఉండదు. అందుకే చేసిన పనులకు బిల్లులు చెల్లించండి అంటూ వేలాదిమంది వైసీపీ ద్వితీయ శ్రేణి నేతలు పెద్ద నాయకుల చుట్టూ తిరుగుతున్నారు. వారిపై ఒత్తిడి చేస్తున్నారు. ప్రభుత్వం మారితే పైసా కూడా ఎవరని ఆందోళన చెందుతున్నారు. అయితే గత ప్రభుత్వాలు.. ముందు ప్రభుత్వాలు చేసిన పనులకు బిల్లులు చెల్లించేవి. జగన్ సర్కార్ ఆ సంప్రదాయాన్ని మార్చేసింది. గత ప్రభుత్వంలో జరిగిన పనులకు సంబంధించి బిల్లులు చెల్లించలేదు. బాధితులు కోర్టులకు వెళ్లినా..వారికి న్యాయం జరగలేదు. దీంతో రేపు టిడిపి ప్రభుత్వం వచ్చిన అదే పని చేస్తుందని వైసిపి చోటా నేతలకు తెలుసు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్



--- విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 14-పట్టణంలో గురువారం పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి పరిశీలించారు . కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుపరచడానికి మున్సిపల్ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారని . ప్రతి వార్డులో పారి శుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు దోహదపడుతున్నామని అన్నారు . పట్టణంలో పలు ప్రాం తాలలో తిరుగుతూ శానిటేషన్ పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలిచ్చారు. శానిటేషన్ కార్మికులతో రోడ్ల డ్రైనేజీ లను శుభ్రం చేయిస్తున్నారు. కమిషనర్ వెంట మున్సిపల్ ఎమ్ ఈఈ రమణ మూర్తి. డీఈ మదు కుమార్ . శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శానిటేషన్ ఇన్ స్పెక్టర్ శివ ప్రసాద్ రెడ్డి. సచివాలయ సిబ్బంది ఉన్నారు .

## చంద్రబాబుతోనే మంచి పరిపాలన సాధ్యం



ఆళ్ళగడ్డ ప్రతినిధి మార్చి 14 విభారె న్యూస్ :- రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు వస్తేనే రాష్ట్రంలో మంచి పరిపాలన జరుగుతుందనే నమ్మకం ప్రజల్లో ఉందని అందువల్లే టిడిపిలో చేరుతున్నారని నియోజకవర్గం టిడిపి యువ నాయకులు భూమా జగద్విఖ్యాత్ రెడ్డి అన్నారు. నియోజవర్గంలోని రుద్రవరం మండలం నక్కలదిన్నె గ్రామానికి చెందిన బాలకృష్ణ, రామకృష్ణ, నాగార్జున, నర్సింహులు, మస్తాన్, పెద్ద తిమ్మరాజుతో పాటు దాదాపు 20 కుటుంబాలకు చెందిన వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలన పట్ల ప్రజల విసుగు చెంది ఉన్నారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే పరిపాలన బాగుంటుందని నమ్మకంతోనే ప్రజలు టిడిపిలో చేరుతున్నారని అని పేర్కొన్నారు. టిడిపిలో చేరిన వారికి అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. అనంతరం బాబు సూపర్ సిక్స్ పథకాలలో ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## సచివాలయ హెల్త్ సెక్రటరీలు సమస్యలపై సీఎం కు వినతిపత్రం భద్రత సిబ్బంది కి ఇవ్వాలని సూచించిన సీఎం

--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి :- రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయహెల్త్ సెక్రటరీలు వైద్య, ఆరోగ్యశాఖ కార్యక్రమాలను, ప్రభుత్వ ప్రజలలోకి తీసుకెళ్ళడంలో కీలకమైన పాత్ర నిర్వహిస్తున్నామని నంద్యాల జిల్లా హెల్త్ సెక్రటరీల అధ్యక్షులు పద్మావతి అన్నారు. గురువారం బనగానపల్లె లో పలు కార్యాకమంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు . నంద్యాల జిల్లా హెల్త్ సెక్రటరీల అధ్యక్షులు పద్మావతి సీఎం కు వినతిపత్రం ఇచ్చేందుకు ప్రయత్నించారు. సీయం గమనించి భద్రత సిబ్బంది కి ఇవ్వాలని సూచించారు. జిల్లా అధ్యక్షులు పద్మావతి భద్రత సిబ్బంది కి వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షులు పద్మావతి మాట్లాడుతూ వార్డు, గ్రామ సచివాలయ హెల్త్ సెక్రటరీలు విధి నిర్వహణలో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నామని తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామని ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తమరు పరిశీలించి, పరిష్కరించాలని వినతిపత్రం లో పలు సమస్యలను వివరించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా హెల్త్ సెక్రటరీ అధ్యక్షులు పద్మావతి. కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జనసేన ఆవిర్భావ దినోత్సవం

--- టిడిపి , జనసేన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం: మాజీ మంత్రివర్యులు




-విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 14- నంద్యాలలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు . 10 వసంతాలు పూర్తి చేసుకుని 11 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న జనసేన పార్టీ 11వ ఆవిర్భావ సభను నంద్యాలలో స్థానిక పద్మావతి నగర్ లో నిర్వహించారు.జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నంద్యాల జనసేన పార్టీ సమన్వయ కర్త యాదవల్లి విశ్వనాధ్ జనసేన నాయకులు పిడతల సుధాకర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయం మరియు జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి , టిడిపి రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన ఆవిర్భావ దినోత్సవం మరియు పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి విచ్చేసిన జనసేన నాయకులకు కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు టిడిపి నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఇప్పటికే రెట్టించిన ఉత్సాహంతో టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ గారి విజయానికి ప్రతి ఒక్కరు నంద్యాలలో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన , టిడిపి నాయకులు నందిగల్ల సందీప్, బింగుమల్ల సాయి జయంత్, పబ్బతి రవి, అమర్నాథ్, నగేష్, సురేష్ చౌదరి, శాశవలి తదితరులు పాల్గొన్నారు.

# 8 గ్రామాలలో 3.96కోట్ల రూపాయలతో చేపట్టిన 25 అభివృద్ధి కార్యక్రమాలు

--- ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎంపీ



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 14-నంద్యాల నియోజకవర్గ నంద్యాల మండల పరిధిలోని ఏడు గ్రామాలలో 3.96 కోట్ల రూపాయలతో 25 అభివృద్ధి కార్యక్రమాలను బుధవారం ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి తో కలసి ఘనంగా ప్రారంభించారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన 5 సంవత్సరాలలో 2 సంవత్సరాలు కరోనాతో గడిచిపోయాయని, కేవలం 3 సంవత్సరాల స్వల్ప వ్యవధిలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలను శరవేగంగా చేపట్టామని తెలిపారు . అభివృద్ధి సంక్షేమం రెండు సమానంగా చేపడుతూ ప్రగతి పథంలో ముందుకెళ్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నంద్యాల మండలంలోని 8 గ్రామాలకు సంబంధించి 3.96 కోట్ల రూపాయలతో 25 అభివృద్ధి కార్యక్రమాలను ఒకేరోజు ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పోలూరు గ్రామంలో ఒక కోటి 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు మరియు గ్రామ సచివాలయాన్ని అభివృద్ధి పనులు ప్రారంభించామని తెలిపారు. మునగాల గ్రామంలో 25 లక్షల రూపాయలతో పాఠశాల భవనాన్ని నిర్మించడం జరిగిందన్నారు. ఇందులో 12 లక్షల రూపాయలు ప్రభుత్వ నిధులు కాగా, మరో 13 లక్షల రూపాయలు స్థానిక గ్రామ సర్పంచ్ లోకేష్ రెడ్డి, రామచంద్ర రెడ్డి విరాళంగా అందించడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా పాఠశాల భవన నిర్మాణానికి రమణారెడ్డి స్థలాన్ని దానం చేశారని వారందరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. రయమల్పురం గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విడుదలైన నిధుల నుండి 12 లక్షల రూపాయలతో సిసి డ్రైనేజ్ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. కొత్తపల్లి గ్రామంలో 40 లక్షలతో 4 సీసీ రోడ్లను నిర్మించి ప్రారంభించామన్నారు. అలాగే విద్యుత్ స్తంభాలను, వైర్లను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా పరిష్కారం చేయడం జరిగిందన్నారు. అయ్యలూరు గ్రామంలో 45 లక్షలతో రెండు రైతు భరోసా కేంద్రాలను, 30 లక్షలతో సిసి రోడ్లు, 40 లక్షలతో సచివాలయ భవన నిర్మాణం మరియు 10 లక్షలతో విద్యుత్ సరఫర మరియు నీటి సరఫరాకు ఏర్పాట్లను చేయడం జరిగిందని చెప్పారు. ఈ గ్రామంలో కోటి 25 లక్షల అభివృద్ధి పనులను ప్రారంభించామన్నారు. చాపిరేవుల గ్రామం శిల్పానగర్లో 46 లక్షలతో ప్రజల నీటి సౌకర్యం కల్పించామన్నారు, అలాగే గడపగడపకు మన ప్రభుత్వం నిధుల నుండి 15 లక్షలతో సిసి రోడ్లను, డ్రైన్లను నిర్మించి వాటిని ప్రారంభించడం జరిగిందన్నారు. పాండురంగాపురం గ్రామంలో రైతన్నల కోరిక మేరకు ఎంపీ నిధుల నుండి 10 లక్షలతో గ్రావెల్ రోడ్డును వేయడం జరిగిందని, రైతుల తరఫున ఎంపీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. పుసులూరు గ్రామంలో గత ఎన్నో సంవత్సరంల నుండి నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, తన దృష్టికి రాగా శాశ్వత పరిష్కారం చేసేందుకు 20 లక్షలతో కుందునది నుండి నీటి సరఫరాకు పైపులను వేసి పూర్తి చేసి వాటిని నేడు ప్రారంభించడం జరిగిందన్నారు. . ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులుగా బరగొడ్ల హుస్సేన్ భాష

ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 14 విభారె న్యూస్ :- కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులుగా ఆళ్లగడ్డ కు చెందిన బరగొడ్ల హుస్సేన్ భాషను నియమించారు. గురువారం జరిగిన కాంగ్రెస్ పార్టీ నంద్యాల పార్లమెంట్ జిల్లా కార్యవర్గ సమావేశం లో బరగోడ్ల హుస్సేన్ బాష ని నంద్యాల జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా నియమించినట్టు హుస్సేన్ బాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను వైస్ ప్రెసిడెంట్ గా నియమించినందుకు నంద్యాల డిసిసి అధ్యక్షులు లక్ష్మి నరసింహ యాదవ్ కి అలాగే ఏపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలమ్మకి, వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్వలికి, తులసి రెడ్డికి మరియు ఎఐసిసి మల్లికార్జున కి కాంగ్రెస్ పార్టీలో నా పనిని గుర్తించి నన్ను వైస్ ప్రెసిడెంట్ గా నియమించినందుకు ముఖ్యంగా జిల్లా అధ్యక్షులు లక్ష్మి నరసింహ యాదవ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజలకు , నా యొక్క బలోపేతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని ఆళ్లగడ్డ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో ముస్లిం మైనార్టీ కార్యదర్శి శంసుల్ హాక్ , జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం మల్లేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వై. సంజీవ కుమార్, జిల్లా నాయకులు నజీర్ బాష, మహబూబ్ బాష, పాశం వెంకట నరసింహుడు, పసుపులేటి లక్ష్మి నరసింహుడు, చాకలి నాగయ్య, శ్రీనివాసులు, పాపాజి, దస్తగిరి తదితర నాయకులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలను అరికట్టాలి....



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :-మార్చ్ 14 డోన్ మండలం వెంకటాపురం గ్రామ పంచాయతీ నందు ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ ఆడపిల్లలను రక్షించాలని చదువు యొక్క ప్రాధాన్యత వివరిస్తూ బాల్య వివాహాలను అరికట్టాలని బాల్యవివాహాలపై ఉన్న చట్టాల గురించి వివరిస్తూ బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలను గురించి గ్రామ ప్రజలకు అవగాహన కలిగించడం జరిగింది. గ్రామంలో ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నాయని తెలిస్తే వెంటనే 1098 కి ఫోన్ చేయడం మరియు గ్రామంలో అధికారులకు సమాచారం తెలియజేయడం లేదా మహిళ శిశు సంక్షేమ శాఖకు తెలియపరచాలని అన్నారు. బాలికలకు పోషకాహారం గురించి వివరించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రాజేశ్వరరావు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మునీంద్ర, ఉపాధ్యాయులు ముబారక్, హుస్సేనమ్మ, ఏఎన్ఎం సుగుణమ్మ ఎం ఎల్ పి హెచ్ లక్ష్మి వెంకటాపురం ఏడబ్ల్యూడబ్ల్యూ టీఎస్ రాజేశ్వరి ఐ ఎం విజయలక్ష్మి ఎం ఉషారాణి ఆశా వర్కర్ సిహెచ్ తిరుపతమ్మ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూరు పడకల ప్రభుత్వ వైద్యశాల ప్రారంభోత్సవం



---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 14-22 కోట్లతో నిర్మించిన 100 పడకల ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హాబీబుల్లా, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి,ఆళ్లగడ్డ ఎమ్మెల్యే బ్రిజేంద్రనాథ్ రెడ్డి, మార్క్ ఫెడ్ చైర్మన్ పి.పి. నాగిరెడ్డి, ఎ.పి.ఇరిగేషన్ బోర్డ్ ఛైర్మన్ కర్రా గిరిజ, జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నంద్యాల పట్టణంలో కోటి 48లక్షల అభివృద్ధి పనులు

ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 14-నంద్యాల పట్టణంలోని ఎన్జీఓ కాలనీ, ఎస్బీఐ కాలనీ, వైఎస్ఆర్నగర్ కాలనీలలో గురువారం నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా ముఖ్యఅతిథిగా హాజరై కోటి 48లక్షలతో ఆయా వార్డులలో నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లను ప్రారంభించారు. ఇందులో కోటి10లక్షల పనులను ప్రారంభించగా, మరో 38లక్షలతో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణానికి భూమిపూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి, వార్డు కౌన్సిలర్లు దేశం సులోచన, వాసగిరి విజయభాస్కర్, తూర్పునాటి సావిత్రమ్మ, వార్డు ఇంచార్జులు దేశం సుధాకర్రెడ్డి, టివి రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నంద్యాల నియోజకవర్గంలో రెండు రోజుల్లో 5కోట్ల 28లక్షల అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. నంద్యాల ప్రజలు రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో పట్టణ మరియు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధిని గమనించాలని మంచి చేసిన వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభివృద్ధికి కార్యాక్రమాలను చేపట్టేందుకు సహకరించాలని కోరారు. గురువారం నంద్యాల పట్టణంలోని ఎస్బీఐ కాలనీ, ఎన్జీఓ కాలని, వైఎస్సార్ నగర్ లో 1కోటి28 లక్షల అభివృద్ధి పనులను చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. అలాగే ఎస్బీఐ కాలనీలో వాకింగ్ ట్రాక్ వరకు ఉన్న లింక్ రోడ్లు, సీసీ కల్వర్ట్ నిర్మాణాలకు భూమిపూజ చేయడం జరిగిందన్నారు. ఒకే రోజు 25 అభివృద్ధి పనులను 8 గ్రామాలల్లో చేపట్టామని తెలియజేయుటకు గర్వగా ఉందన్నారు. త్వరలో ప్రారంభించిన పనులను పూర్తి చేసి ప్రజలకు మరింత సౌకర్యం కలిగించేందుకు కృషిచేస్తామని తెలిపారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190